April - 2023



వేరుశనగలో తెగుళ్ల నివారణపై అవగాహన

పత్తిపుత్తూరులో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

Date: 02/04/2023, Edition: Chittoor(Nagari), Page: 9
Source : https://epaper.sakshi.com/



పొద్దు తిరుగుడు పంట పరిశీలన

Date: 07/04/2023, Edition: Tirupati(Srikalahasti), Page: 9
Source : https://epaper.sakshi.com/



పాఠ్యాంశ ప్రచురణలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపండి

Date : 04/04/2023 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 04



గ్రామీణ యువత స్వయం ఉపాధివైపు మొగ్గు చూపాలి



మామిడి రైతులకు పంట యాజమాన్యం పై
శిక్షణ కార్యక్రమం నిర్వహించిన
కెవికె శాస్త్రవేత్త సుధాకర్

వెదురుకుప్పం -ఆంధ్ర నాడు ఏప్రిల్ 07: మండలానికి చెందిన పూలవారి కండ్రిగ, గొడుగు చింత గ్రామాలలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో మామిడి రైతులకు పంట యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ మామిడిలో తేనె మంచు పురుగు, తామర పురుగు కాయ తొలుచు పురుగు నివారణకు మెటారిజియం అనిసోప్లిఎ అనే జీవశిలీంధ్ర నాశనమందుతో పాటు వేప నూనె పిచికారి చేసి వాటి ఉధృతిని నియంత్రించుకోవచ్చని తెలియజేశారు. అలాగే పిందెరాలుడు నివారణతో పాటు కాయ నాణ్యత పెరగడానికి సూక్ష్మ పోషకాలను పిచికారి చేయాలని సూచించారు. తర్వాత ప్రదర్శన క్షేత్రాలు కోసం 30 మంది రైతులకు జీవ సంబంధిత మందు, వేప నూనె , మ్యాంగో స్పెషల్ ఉచితంగా పంపిణీ చేశారు.



క్రిడా తేనెమంచు పురుగు, మచ్చ తెగులు కనిపిస్తున్నాయని, నివారణకు బుప్రోఫెజిన్ 2 మి.లీలు లేదా థయోమిథాక్జిమ్ 0.5 గ్రాములతో పాటు కార్బండిజం 1 గ్రాము లేదా అజోక్సిస్ట్రోబిన్ 1 మి.లీలను, జిగురు 0.5 మి.లీలను లీటరు నీటిలో కలిపి చెట్టు లోపలి కాండం, కొమ్మలు, కాయలు తడిసేలా పిచికారీ చేయాలని సూచించారు.

లాభదాయకంగా పొద్దుతిరుగుడు
తక్కువ పెట్టుబడితో అధిక రాబడి

సాగులో పొద్దుతిరుగుడు పంట

పుత్తూరు: జిల్లాలోని తూర్పు మండలాల్లో డిసెంబరు 15 అనంతరం ఎక్కువగా పొద్దు తిరుగుడు పంట సాగుపై మొగ్గు చూపుతున్నారు. రాస్ కేవీకే శాస్త్రవేత్తల సాయంతో పాటు, స్థానిక వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, ● ఈ నూనెకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. వార్నిష్ తయారు చేసే పరిశ్రమల్లోనూ వినియోగిస్తున్నారు. జిల్లాలో మాత్రం రబీలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఇ.సి-68414 మోర్డాను రకాలు అనుకూలం. హెక్టారుకు 12 కేజీల విత్తనం అవసరం. హెక్టారుకు 60 కేజీల నత్రజని, 40 కేజీల భాస్వరం, 30 కేజీల పొటాష్ వేయాలి. ● విత్తిన 90 రోజుల్లో పంట కోతకు వస్తుంది. ● ఎకరా సాగు చేస్తే ఖర్చులు పోను రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఆదాయం వచ్చినట్లు తొరూరు గ్రామానికి చెందిన రైతు ఆనందయ్య తెలిపారు.

Date : 11/04/2023 EditionName : ANDHRA PRADES
(TIRUPATI) PageNo : 02



ప్రశ్న జవాబు

వంకాయికి తొలుచు పురుగు ఉన్న దృశ్యం

రేణిగుంట, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఇచ్చిన సమాధానాలు...

ప్రశ్న: వంగలో కొమ్మ, కాయ తొలుచు పురుగు నివారణకు చర్యలు తెలపండి?

- సుబ్రహ్మణ్యం, రైతు, పిచ్చాటూరు మండలం

జవాబు: కొమ్మ, కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయాలి. లింగాకర్షక బుట్టలు ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ.ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- డాక్టర్ శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త, రాస్ కేవీకే

Date : 18/04/2023 EditionName :
ANDHRA PRADESH(CHITTOOR.)
PageNo : 02



ప్రశ్న జవాబు

సత్ఫలితాలు వచ్చే
ఉంది. విజయవాడ ప్రా
విధానాన్ని రైతులు
న్నారు. ఇక్కడ అందుబాటులోకి తీసు
ప్రయోగాత్మకంగా చేపట్టాం. ఈ
మంచి ఫలితాలను ఇస్తుందనే
కలుగుతోంది. **- వి.హరిబాబు**
యుడు, మామిడి రైతు,
మటంపల్లి

రేణిగుంట, న్యూస్‌టుడే: పట్టు పెంపకంతో రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన రాస్ కేవీకే పట్టు శాస్త్రవేత్త పద్మజ

ప్రశ్న: మల్బరీలో ఆకు ముడత తెగులు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి? **- శంకర్, సోమశంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రైతు, ఎస్ఆర్‌పురం మండలం**

జవాబు: వేసవిలో ఈ తెగులు ఎక్కువగా సంక్రమిస్తుంది. వ్యాధి సోకిన కొమ్మపై ముడత పడిన ఆకులను తొలగించి కాల్చి వేయాలి. తరువాత 0.25 గ్రాముల డామినెంట్‌ను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకులను పిచికారీ చేసిన 20 రోజుల తరువాత పురుగులకు మేతగా వినియోగించాలి.

- పద్మజ, పట్టు శాస్త్రవేత్త, రాస్ కేవీకే

Date : 25/04/2023 EditionName :
ANDHRA PRADESH(TIRUPATI) PageNo :
02